# హనుమాన్

హనుమాన్ అనగానే రామభక్తుడని అలాగే చూచిరమ్మనిన కాల్చివచ్చెడి వారని మనకు స్ఫురణకు వస్తుంది. ఈ వేషం ప్రత్యేకంగా హనుమానుని చిలిపి చేష్టలను చూపిస్తూ ప్రేక్షకులను ముఖ్యంగా పిల్లలను ఆనందింపచేయు వేషంగా రూపొందించడింది. నిమ్మకాయను మ్రింగి మరల బయటకు తెప్పించుట మరియు చిల్లరనాణెములను మ్రింగి మరల బయటకు తెప్పించుట ఇటువంటి ప్రదర్శనలతో ఈ వేషం సాగుతుంది. ఈ ప్రదర్శనకు వచ్చు ప్రేక్షకులను ఆకట్టుకొనుట వారిని ఆనందింపచేయుట ఈ వేషం యొక్క ముఖ్యోద్ధేశము. ఒక గోడపై నుండి ఇంకొక గోడపైకి దూకుతూ మర్కట చేష్టలను చేయును.



పైన చెప్పినవే కాక కష్టమైన ప్రదర్శనలు కూడా చేయును. కొబ్బరికాయను తన నెత్తిమీద పగలకొట్టుట. ఇది ఎంతో కష్టంతో కూడిన పని. చిన్నతనం నుండి అభ్యాసం చేసిన కానీ అలవడదు.

విజయవాడకు చెందిన కృష్ణ అను కళాకారుడు శ్రీ హనుమాన్ వేషములతో జానపద కళారూపాల ప్రదర్శనలకొచ్చు ప్రేక్షకులను ఎంతో అలరించుచున్నాడు.

ఈ వేషం ప్రేక్షకులకు మరియు టి.వి. దినపత్రికలవారి ఆదరణపొందుచున్నది..